# ప్రజాశక్తి

గురువారం 12 సెప్టెంబర్ 2024 | 5 | అనంతపురం

# ఐఎబి మళ్లీ వాయిదా..!

**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

సాగునీటి సలహామండలి (ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు ఐఎబి) సమావేశం మరోమారు వాయిదా పడింది. అనంతపురం నగరంలోని రెవన్యూ భవనంలో గురువారం ఉదయం సమావేశం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. అయితే చివరి నిమిషంలో సాగునీటి సలహామండలి సమావేశాన్ని వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నాయి. విజయవాడలో వరద పరిస్థితుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

**మరమ్మతులకు నోచని ప్రాజెక్టులు**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోనున్న సాగునీటి ప్రాజెక్టులు కనీసం మరమ్మతులకు నోచని పరిస్థితుల్లో ఉన్నాయి. పిఎబిఆర్, మిడ్‌పెన్నార్, పేరూరు ప్రాజెక్టులున్నాయి. వీటికి క్రస్ట్ గేట్లకు కనీసం గ్రీసు కూడా పెట్టలేని దయనీయ స్థితిలోనున్నాయి. ప్రభుత్వం నిర్వహణకు కనీస నిధులు కూడా కేటాయించలేదు. ఇక అనంతపురం జిల్లాకు అత్యంత ప్రధానమైన సాగునీటి ప్రాజెక్టు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ. ఈ కాలువ ఆధునీకరణ పనులను పూర్తి రద్దు చేశారు. 70 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కాలువలు గట్లు పూర్తిగా బలహీనపడ్డాయి. ఎప్పుడు ఎక్కడ గండిపడుతుందో తెలియకుండా ఉంది. దీంతో కాలువలో నీటిని కూడా పూర్తి సామర్థ్యంతో తీసుకోలేకపోతున్నారు. తక్షణ మరమ్మతులకైనా రూ.30 కోట్లు నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఇక హంద్రీనీవా పరిస్థితి అదే రకంగా ఉంది. కాలువ ప్రవాహ సామర్థ్యాన్ని ఆరు వేల క్యూసెక్కులకు పెంచుతామని ప్రకటించారు. ఇది కూడా టెండర్ల వరకే పరిమితమైంది. మిడ్‌పెన్నార్ దక్షిణ కాలువ, జిబిసి ఆధునీకరణ పనులు సైతం మధ్యలోనే ఆగిపోయాయి.

**ఈ సీజన్ ఇక అంతేనా..?**

జిల్లాలో సాగు, తాగునీటి ప్రాజెక్టులు పరిస్థితి దయినయంగా మారడంతోపాటు ఈ ఏడాది తుంగభద్ర డ్యామ్ గేట్లు కూడా కొట్టుకుపోయి నీటి నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లాకు రావాల్సినన్ని నీళ్లు ఈసారి వచ్చే అవకాశాల్లేకుండా పోయాయి. ఇప్పుడున్న నీటి లభ్యత ప్రకారమైతే 26 టిఎంసిల వరకు రావొచ్చని అంచనా వేశారు. ఇందులో పది టిఎంసిలు తాగు నీటికి, 16 టిఎంసిలు సాగునీటికి కేటాయించాలని ప్రాథమికంగా అంచనా వేశారు. ఇందులో ఇప్పటికే జిబిసి, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు కింద ఆయకట్టుకు నీటిని అందిస్తున్నారు. ఇక మిడ్‌పెన్నార్ దక్షిన కాలువ కిందనున్న ఆయకట్టుకు, ఉత్తర కాలువ కిందనున్న ఆయకట్టుకు నీటి కేటాయింపులు తేదీలు నిర్ణయించాల్సి ఉంది. దీంతోపాటు జిల్లాలోని సాగునీటి సమస్యలపై చర్చించి నిర్ణయాలు చేయాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఐఎబి సమావేశం ఖరీఫ్ కాలం పూర్తవుతున్నా నిర్వహించలేదు. దీంతో దిగువనున్న శింగనమల, గార్లదిన్నె, తాడిపత్రి ప్రాంతాలతోపాటు, రాప్తాడు నియోజకవర్గంలోని ఆయకట్టు నీటి విడుదలపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. సాధారణంగా అయితే జులై ఆఖరు లేదా ఆగస్టు మొదటి వారంలోపే ఈ సమావేశాన్ని నిర్ణయించే వారు. ఈసారి ఈ సమావేశం ఖరీఫ్ ముగుస్తున్నా జరగకపోవడం గమనార్హం. ప్రస్తుతం నిర్వహిస్తామని ప్రకటించి మరోమారు వాయిదా వేయడంతో జిల్లాకు సాగు, తాగునీటి అవసరాలపై చర్చ, కేటాయింపులు మరో సారి వాయిదా పడ్డాయి.

# వెళ్లి రావయ్యా.. గణపయ్యా..!

**◆ జిల్లాలో ముగిసిన చవితి ఉత్సవాలు ◆ కన్నుల పండువగా నిమజ్జనోత్సవాలు**

అనంతపురంలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథుడు

జిల్లాలో వినాయక చవతి వేడుకలు ముగిశాయి. గత ఐదు రోజులుగా మండపాల్లో కొలువుదీరిన వినాకుడు ప్రత్యేక పూజలు అందుకున్నారు. ఉత్సవాల్లో చివరి రోజు బుధవారం నాడు విఘ్నేశ్వరున్ని నిమజ్జనానికి తీసుకెళ్లారు. జిల్లా వ్యాప్తంగా నిమజ్జనోత్సవ కార్యక్రమం సందడిగా సాగింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమ, మంగళవారాల్లో నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేశారు. ఐదవ రోజు బుధవారం నాడు అన్ని ప్రాంతాల్లోనూ ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. నిమజ్జనోత్సవం సందర్భంగా యువకులు, పిల్లలు, మహిళలు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. రంగులు జల్లుకుంటూ డీజె శబ్దాల నడుమ సంతోషంగా నృత్యాలు చేశారు. నిమజ్జనంలో ఎలాంటి అపశృతులూ చోటు చేసుకోకుండా పోలీసు, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతపురం నగరంలో రాత్రి 1 గంట వరకు నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి.

అనంతలో నిర్వహించిన శోభాయాత్రలో పాల్గొన్న జనం

అనంతపురంలో నిర్వహించిన శోభాయాంత్రలో చిన్నారుల నృత్య ప్రదర్శన

అధికారులతో మాట్లాడుతున్న జి.ఓబులు

## తాగునీటి సరఫరా కార్మికుల సమ్మె కొనసాగింపు

### అధికారులతో చర్చలు విఫలం

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

వేతనాలు, ఈఎస్ఐ బకాయిలు చెల్లించాలని కోరుతూ శ్రీ సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె నేపథ్యంలో కార్మిక సంఘాల నాయకులు, కార్మికులతో అధికారులు బుధవారం నాడు చర్చలు నిర్వహించారు. బకాయి వేతనాల చెల్లింపులో అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో చర్చలు విఫలం అయ్యాయి. అధికారులు ప్రస్తుతం సమ్మె విరమించాలని, వేతనాలకు సంబంధించి ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వేతనాలు చెల్లిస్తేనే సమ్మె ఆపుతామని కార్మిక సంఘాల నాయకులు అధికారులకు తేల్చి చెప్పారు. దీంతో సమ్మెను యథాతథంగా కొనసాగించనున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు బకాయి వేతనాలు ఇవ్వకుండా సమ్మెను విరమింపజేయాలని కోరడం సరికాదన్నారు. కార్మికులు కోరుతున్న న్యాయమైన సమస్యలన్నింటినీ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలను కలెక్టర్‌కు తెలియజేస్తామన్నారు. ప్రస్తుతం సమ్మె యథావిధిగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాగునీటి సరఫరా యూనియన్ అధ్యక్షులు ఎర్రిస్వామి, వన్నూరుస్వామి, కొండారెడ్డి, సోమశేఖర్, తిప్పేస్వామి, నారాయణస్వామి, ప్రభాకర్, గంగాధర్, రామాంజనేయులు, నరేష్, రమేష్, రాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బీటెక్ ఫలితాలు విడుదల

**ప్రజాశక్తి-అనంతపురం**

అనంతపురం జెఎన్‌టియు పరిధిలోని జూలై నెలలో నిర్వహించిన బీటెక్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి.బీటెక్ మూడవ సంవత్సరం, రెండవ సెమిస్టర్ (ఆర్-19), (ఆర్ 15) సప్లిమెంటరీ, బీటెక్ మూడవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, బీటెక్ నాల్గవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్ 19), (ఆర్ 15) సప్లిమెంటరీ, ఎంబీఏ ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21), (ఆర్ 17) సప్లిమెంటరీ, ఎంసీఏ .ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21), (ఆర్ 20) సప్లిమెంటరీ, ఎంసీఏ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 21), రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎమ్మెస్సీ నాలుగవ సెమిస్టర్ (ఆర్ 20) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య ఆదేశాల మేరకు విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి.నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎపి.శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డా॥ఎం.అంకారావు, డా॥ఎస్.శ్రీధర్ తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం www.jntuaresults.inను సంప్రధించాలని తెలిపారు.

## జీవో 85కు వ్యతిరేకంగా వైద్యుల నిరసన

**ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం**

జీవో 85కు వ్యతిరేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య అధికారులు బుధవారం 2వ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్వాతిలక్ష్మీ మాట్లాడుతూ జీవో 85 ప్రస్తుతం వైద్యాధికారులుగా పని చేస్తున్న వారికి తీవ్ర అన్యాయం చేసేదిలా ఉందన్నారు. ప్రభుత్వం వైద్యులతో సంప్రదింపులు జరిపి ఈ జీవోను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక లడ్డూ వేలంపాట

లడ్డును అందిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

అనంతపురం అర్బన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేలం పాటలో మొదటి లడ్డూను రూ.1.56 లక్షలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి దక్కించుకున్నారు. మరో లడ్డూను రూ.5001కు టిడిపి నాయకుడు చంటి దక్కించుకున్నారు. లడ్డూలను ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు గంగారామ్, టిడిపి నాయకులు పోతుల లక్ష్మీ నరసింహులు, బండి కాశీ విశ్వనాథ్, జస్వంత్ వ్యాస్ పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాం భద్రతపై నిపుణుల సిఫార్సులను అమలు చేయండి

**ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం లేఖ**

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

తుంగభద్ర డ్యాం భద్రతపై ఏకే బజాజ్ నేతత్వంలోని నిపుణుల కమిటీ ఇచ్చిన సూచనల అమలుకు వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం నాడు లేఖను పంపారు. రాశారు. ఈ సందర్భంగా రాంభూపాల్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం భద్రతపై కేంద్ర జల వనరుల శాఖ చేపట్టిన అధ్యయన బందం ఇచ్చిన నివేదికను అమలు చేసేందుకు కర్నాటక, తెలంగాణ ప్రభుత్వాలతో చర్చించి అవసరమైన నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని కోరారు. అనంతపురం జిల్లాకు ఉన్న ఏకైక నికర సాగునీటి వనరు తుంగభద్ర డ్యామ్ అన్నారు. ఈ డ్యాం పటిష్టత ప్రమాదంలో పడితే అందరికంటే ఎక్కువ నష్టం జరిగేది అనంతపురం జిల్లా రైతాంగానికే అన్నారు. తుంగభద్ర డ్యామ్ నుంచి వస్తున్న నీటి నుంచే జిల్లా ప్రజల దాహార్తి తీర్చేందుకు శ్రీరామిరెడ్డి, సత్యసాయి వాటర్ ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. తుంగభద్ర డ్యాంకు ఉన్న 33 గేట్ల కాల పరిమితి తీరిందని, వాటి స్థానంలో కొత్త గేట్లను అమర్చాలని, 22వ గేటు వద్ద పడ్డ గుంత వల్ల డ్యామ్‌కు పెద్ద ప్రమాదం ఉందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ నియమించిన ఏకే బజాజ్ నేతతంలోని నిపుణులు తుంగభద్ర బోర్డు ప్రాజెక్టు అధికారులకు ప్రాథమిక నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. ఈ వార్తలు జిల్లా ప్రజలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయని చెప్పారు. 70 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన గేట్ల వల్ల ప్రస్తుతం నీటి నిలువను కాపాడడం సాధ్యం కాదని ఈనిపుణుల బందం అభిప్రాయం వ్యక్తం చేసిందన్నారు. ప్రస్తుతం ఉన్న గేట్ల ఎత్తును రెండున్నర అడుగులకు పైన ఉండేటట్లు చూడాలని, చాలా కాలంగా తుంగభద్ర డ్యామ్‌లో పనిచేసిన నీటి అధికారులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వాలు తగిన శ్రద్ధ పెట్టకపోవడం విచారకరం అన్నారు. గేట్లను 2.5 ఆడుగుల ఎత్తు పెంచి, నూతన గేట్లు అమర్చాలని ఏకే బజాజ్ కమిటీ తేల్చి చెప్పినందున ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుతం నిపుణులు చెప్పినట్లు 33 గేట్లను నూతనంగా ఏర్పాటు చేసేందుకు సుమారుగా రూ.256 కోట్లు ఖర్చవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నిధులను కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కేటాయించాలన్నారు. హెచ్‌ఎల్‌సి, ఎల్ఎల్‌సి కాలువల పరిస్థితి కూడా దయనీయంగా ఉందని, 12 సంవత్సరాల క్రితం ప్రారంభించిన హెచ్‌ఎల్‌సి ఆధునీకరణ పనులు ఇప్పటికి పూర్తి కాలేదన్నారు. ఒకవైపు డ్యామ్ భద్రత, మరోవైపు హెచ్‌ఎల్‌సి ఆధునికీకరణ పనులకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి అనంతపురం జిల్లా ప్రజలను కాపాడాలన్నారు. డ్యాం భద్రతపై నిపుణుల అధ్యయన నివేదికపై రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, నీటి రంగ నిపుణులతో సమావేశం జరిపి తుంగభద్ర పరిరక్షణ, హెచ్ఎల్సీ ఆధునీకరణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సలహాలు, సూచనలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సాగునీరు అందించేలా చర్యలు

**కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్**

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జిల్లాలో ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ ఆదేశించారు.కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పంట నమోదు ప్రక్రియ నిర్దేశించిన గడువు సెప్టెంబరు 15వ తేదీ లోపు పూర్తిచేసే విధంగా అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. కౌలు రైతు కార్డుల జారీ ప్రక్రియలో అలసత్వం వహించకుండా నిర్దేశిత కాలంలోనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వేరుశనగ సాగు విస్తీర్ణం తగ్గడానికి గల కారణాలు తెలపాలని అధికారులను కోరారు. 80 శాతం సబ్సిడీపై ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులు అందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గురువారం నాడు ఆల్ ఇండియా రేడియోలో ఉదయం 7.45 గంటల నుంచి 8.15 గంటల వరకు పంట సాగుదారు హక్కు పత్రంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం ప్రసారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని సమస్యలు తెలియజేసి పరిష్కారాలను తెలుసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మతో వ్యవసాయ అనుబంధం శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యల్లనూరులో టిడిపి, వైసిపి గ్రూపుల ఘర్షణ

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి

**ప్రజాశక్తి-యల్లనూరు**

మండల కేంద్రంలో టిడిపి, వైసిపి గ్రూపుల మధ్య బుధవారం నాడు ఘర్షణ చోటు చేసుకుంది. వైసీపీకి చెందిన దాసరి రమణ, టిడిపి మాజీ సర్పంచి కొత్తమిద్దె ఓబులేసు గ్రూపులు పరిస్పరం కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో దామోదర్, వీరనారప్పకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గత ఇరవై రోజుల క్రితం కుటుంబ కలహాలతో కటిక ముని ఇంటిపై దాడి జరిగింది. అది కాస్త రెండు గ్రూపుల మధ్య ఘర్షణగా మారింది. ఇందులో భాగంగా వైసీపీకి చెందిన రాము, రమణారెడ్డి, టిడిపికి చెందిన దామోదర్, వీరనారప్పల మధ్య పరస్పర దాడులు చోటు చేసుకున్నాయి. అప్పటి నుంచి రెండు గ్రూపుల మధ్య ఘర్షణ వాతావరణం కొనసాగుతూనే ఉంది. అందులో భాగంగా బుధవారం నాడు ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే వరకు పరిస్థితి వెళ్లింది. దాడి విషయం తెలుసుకున్న పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టారు. ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

**వరుస దాడులతో జనం బెంబేలు**

**ఎస్‌హెచ్ఓ లేకపోవడమే కారణమా..?**

ఇటీవల మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ, వ్యక్తిగత ఘర్షణలతో వరుస దాడులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. సమస్యాత్మక గ్రామాలైన వెన్నపూసపల్లి, యల్లనూరు, గొడ్డుమర్రి, తిమ్మంపల్లి, కొడవండ్ల పల్లి గ్రామాల్లో సమస్యాత్మక ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఇంతటి సమస్యాత్మక మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ లేకపోవడం గమనార్హం. గ్రామాల అభివద్ధి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన గ్రామసభల కార్యక్రమంలో వెన్నపూసపల్లి గ్రామంలో వైసీపీ, టిడిపి గ్రూపుల మధ్య ఘర్షణ జరిగింది. మండల కేంద్రంలో కుటుంబ వ్యవహారంలో చోటు చేసుకున్న గొడవలో వైసీపీ, టిడిపి నేతలు తలదూర్చి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. ఇలా మండలంలో తరచూ గొడవలు జరుగుతుండడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మూడు నెలలుగా ఎస్‌హెచ్ఓ పోస్టు ఖాళీ**

యల్లనూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లేక మూడు నెలలు కావొస్తోంది. గత ఎస్ఐ గిరిబాబు దీర్ఘ కాలిక సెలవుపై వెళ్లడంతో పుట్లూరు సర్కిల్ పరిధిలో ఉన్న యల్లనూరు, పుట్లూరు మండలాలకు అప్‌గ్రేడ్ సిఐ సుబ్రహ్మణ్యం బాధ్యతలు చూస్తున్నారు. యల్లనూరులో ఎస్ఐ లేకపోవడంతో ఇన్‌ఛార్జి బాధ్యతలు ఆయనకే అప్పజెప్పారు. సమస్యాత్మక గ్రామాలు ఉన్న నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పోలీస్ స్టేషన్‌కు ఎస్‌హెచ్ఓను నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆయకట్టుకు 130 రోజులు సాగునీరు ఇవ్వాలి

**ఐఎబి సమావేశంలో తీర్మానం చేయాలి : ఎపి రైతుసంఘం**

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జిల్లాలో ఆయకట్టుకు 130 రోజులు సాగునీరు ఇచ్చేలా నేడు జరిగే ఐఎబి సమావేశంలో తీర్మానం చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాలో గత రెండు సంవత్సరాలుగా వర్షాలు రాక భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రస్తుతం కర్ణాటకలో వర్షాలు రావడంతో తుంగభద్ర డ్యాం లోకి పూర్తి స్థాయిలో నీరు చేరాయన్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా నీరు తాగునీటికి పది టీఎంసీలు కేటాయించి, హెచ్‌ఎల్‌సి ఆయట్టుకు మిడ్ పెన్నార్ కింద ఉత్తరం దక్షిణ, కాలువలు కింద ఉన్న ఆయకట్టకు 130 రోజులు పూర్తిస్థాయిలో నీరు ఇచ్చే విధంగా ఐఎబి సమావేశంలో నిర్ణయించి రైతులకు భరోసా కల్పించాలన్నారు. పిఎబిఆర్ కుడికాలువ, హెచ్‌ఎల్‌సి కాలువ కింద ఉన్న చెరువులన్నింటినీ నింపాలన్నారు. తుంగభద్ర ఎగువ కాలువ అధునీకరణ పనులకు నిధులు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హంద్రీనీవా కాలువ వెడల్పుకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలన్నారు. తుంగభద్ర డ్యామ్ భద్రతపై కమిటీ ఇచ్చిన నివేదికను అమలుకు ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక ప్రభుత్వాలు చర్యలు తీసుకునే విధంగా జిల్లా ప్రజా ప్రతినిధులు ఆ ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

# ప్రభుత్వ సేవలను ప్రజలకు తెలియజేయండి

**కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్**

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

తహశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద మండల స్థాయిలో ప్రజలకు అందే సేవల బోర్డును తయారు చేసి ప్రదర్శించాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టమ్ (పిజిఆర్ఎస్)కు సంబంధించి వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మండల సర్వేయర్లు, సిఎస్‌డిటిలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇస్తున్న అర్జీలు, వాటి పరిష్కారంపై త్వరలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారన్నారు. ఈ నేపథ్యంలో అర్జీల పరిష్కారంపై అన్ని శాఖల అధికారులు దృష్టి సారించాలని తెలియజేశారు. కుల ధ్రువీకరణ, అడంగల్, 1బి, తెల్ల రేషన్ కార్డులు, పెన్షన్స్ ఇలాంటి సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలన్నారు.

## చిరుధాన్యాలపై రైతులకు శిక్షణ

**ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం**

రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానంలో చిరుధాన్యాల పంటలపై రైతులకు శిక్షణ, సందర్శన కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. పరిశోధన స్థానం అధిపతి డా॥ఎం.విజయ శంకర్ బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో డా॥ఎల్.మాధవీలత పలు విషయాలను వెల్లడించారు. అనంతరం రైతులకు ఉచితంగా పిచికారి పనిముట్లు, ఎరువులను అందజేసారు. ఈ కార్యక్రమంలో డా॥జి.నారాయణస్వామి, సీనియర్ శాస్త్రవేత్త డా॥కె.నటరాజ్, డా॥ఐ.భాస్కర రావు, డా॥కె.లక్ష్మణ్, డా॥ఎన్.రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు అందిస్తున్న ప్రభాకర్ చౌదరి మద్దతుదారులు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

విజయవాడలో వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు తమ వంతు సహాయంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో బాధితులతో దుప్పట్లు పంపిణీ చేశారు. బుధవారం నాడు 42వ డివిజన్లో బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవర్ల మురళి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గోపాల్ గౌడ్, ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజనేయులు, యూనిట్ ఇన్‌ఛార్జి వడ్డే మురళి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ బృందానికి అభినందనలు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

విజయవాడ వరద బాధితుల సహాయార్థం వారం రోజులు పాటు అక్కడే ఉండి బాధితులకు పలు సేవా కార్యక్రమాలు అందించిన జిల్లా రెడ్ క్రాస్ బృందం సభ్యులకు రెడ్ క్రాస్ ఛైర్‌పర్సన్ కాపు భారతి అభినందించారు బుధవారం ఆర్ట్స్ కళాశాలకు చెందిన రెడ్ క్రాస్ బందం సభ్యులను కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు, జిల్లా రెడ్ క్రాస్ ఛైర్‌పర్సన్ కాపు భారతి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవనంలో శాలువా, బొకేలతో సన్మానించారు. వరదల్లో అన్ని కోల్పోయి నిస్సహాయ స్థితిలో ఉన్న అభాగ్యులకు సాయం చేయడం మంచి కార్యక్రమం అని రెడ్‌క్రాస్ బృందం సభ్యులు కొనియాడారు. ఈ కార్యక్రమములో రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, మేనేజింగ్ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఆలంబన జనార్దన్, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ గౌడ్, విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న 'సత్యసాయి' కార్మికుల సమ్మె

**నార్పల :** మండలంలోని బి.పప్పూరు శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులకు బకాయి వేతనాలు మంజూరు చేయాలని చేపట్టిన సమ్మె బుధవారం 21వ రోజుకు చేరుకుంది. పంప్ హౌస్ వద్ద కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు మాట్లా డుతూ 21 రోజులుగా సమ్మె చేస్తుంటే అధికారులు నిద్రావస్థలో ఉన్నారని మండిపడ్డారు. అరకొర వేతనంతో జీవించే కార్మికులకు 6 నెలలుగా వేతనం ఇవ్వకపోతే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారుల మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని మండిపడ్డారు. అధికారులు వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు కార్మికుల సమస్యలు పరిష్కారం చెయ్యకుండా మొండిగా వ్యవహరిస్తే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శ్రీరాములు, చంద్రమోహన్, నరసింహులు, ధనుంజ య, ఈశ్వరయ్య, శివశంకర్, అంకన్న, శరత్‌బాబు, నాగరాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముళ్లపొదలు తొలగించాలని వినతి

**పుట్లూరు :** మండలంలోని బాలాపురం గ్రామపంచాయతీకి చెందిన శ్మశానవాటికలో ముళ్లపొదలను తొలగించాలని కోరుతూ బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయంలో సెక్రటరీకి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ బాలాపురం నుంచి పసల పయ్యకుంటకు వెళ్లే దారి చాలా ఇబ్బందిగా ఉందని, శ్మశాన వాటికలో దట్టంగా కంప చెట్లు పెరిగియన్నారు. ఇటీవల గ్రామసభలో అర్జీ ఇచ్చినా ఫలితం లేదన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలించాలని లేనిచో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, బి.భాస్కర్‌రెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సెక్రటరీకి వినతి ఇస్తున్న సిపిఎం నాయకులు

## పౌష్టికాహారం తీసుకోవాలి

**పెద్దపప్పూరు :** మండలంలోని చిన్నయక్కలూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పౌష్టికాహార వారోత్స వాలు నిర్వహించారు. అందులో ఎఎన్‌ఎం పుష్పలత, అంగన్వాడీ టీచర్లు ఉమాదేవి, పద్మావతి, మహా లక్ష్మి, వరలక్ష్మి, మహిళా పోలీసు సుప్రియ, ఉపాధ్యాయులు నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గర్భిణి కడుపులో ఉండే బిడ్డ పౌష్టికంగా, ఆరోగ్యంగా ఎదగాలంటే ఆకుకూరలు, మునగాకు, కరివేపా కు, మొక్కజొన్న కంకి, రాగిముద్ద, రాగి రొట్టె, గుడ్లు, పాలు, తదితర బలమైన ఆహారం తీసుకోవాల న్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## మడుగుపల్లి సచివాలయం తనిఖీ

**పుట్లూరు :** మండలంలోని మడుగుపల్లె సచివాలయాన్ని బుధవారం ఎంపిడిఒ యోగానందరెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సక్రమంగా అందించాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

**ఉరవకొండ :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఇఒలు ఈశ్వరప్ప, రమాదేవి సూచించారు. పట్టణంలోని ఎస్‌కె ప్రభుత్వ పాఠశాల క్రీడా ప్రాంగణంలో బుధవారం హెచ్‌ఎం మల్లికార్జున ఆధ్వర్యంలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. బాల, బాలికలకు అండర్-14, అండర్ 17 విభాగాల్లో యోగా, షటిల్, బ్యాడ్మింటన్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, చెస్ పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మారుతి, ప్రసాద్, రాజేష్, చంద్ర, లతాదేవి, కళ్యాణి, ప్రవీణ్, నరసింహులు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆమిద్యాలలో పౌష్టికాహార మాసోత్సవాలు

**ఉరవకొండ :** మండలంలోని ఆమిద్యాల-5 అంగన్వాడీ కేంద్రంలో బుధవారం వైద్య, అంగన్వాడీ సిబ్బంది సంయుక్తంగా పౌష్టికాహార మసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు సంపూర్ణ పోషణపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే రేషన్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే బాల్య వివాహం వల్ల కలిగే అనర్థాలు, భ్రూణహత్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఒ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్‌ఎండి షఫీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రబియాబి, హెల్త్ సూపర్వైజర్ శేఖర్, భవాని, ఎఎన్‌ఎం చాముండేశ్వరి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతన శాఖకు అనుమతి

**గుత్తి :** ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్‌కు సంబంధించి నూతన శాఖ ఏర్పాటుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అనుమతి లభించింది. అనంతపురం నగరంలో పట్టణ బ్యాంకు నూతన శాఖ ఏర్పాటు చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చింది. ఈ మేరకు బుధవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ కార్యాలయంలో ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ ఏఏ బషీర్ నుంచి ది కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ జిలానీ, సీఈవో ఎస్.మహేశ్వర ప్రసాద్ లైసెన్స్ పత్రాలు అందుకున్నారు. ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ అభివృద్ధి చెందడంతో తమకు నూతన బ్రాంచ్ ఏర్పాటుకు అనుమతి వచ్చిందని బ్యాంకు అధ్యక్ష, సీఈవోలు తెలిపారు.

జయలక్ష్మమ్మ(ఫైల్‌ఫోటో)

## మహిళ నేత్రదానం

**గుత్తి :** పట్టణంలోని మెయిన్ బజారులో నివాసం వుండే వంకదారి జయలక్ష్మమ్మ తన నేత్రాలను దానం చేశారు. ఆమె బుధవారం మృతి చెందడంతో హైదరాబాద్‌కు చెందిన ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు నేత్రాలు సేకరించి తీసుకెళ్లారు. తన నేత్రాలను మరణాంతరం దానం చేయాలని గతేడాది ఆమె కోరడంతో కంటి ఆసుపత్రికి నేత్రాలు దానం చేసినట్లు ఆమె కుమారుడు బాలకృష్ణ తెలిపారు. వంకదారి జయలక్ష్మమ్మ కుటుంబ సభ్యుల సమక్షంలో కంటి ఆసుపత్రి ప్రతినిధి శివకుమార్ ప్రశంసా పత్రం అందజేశారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌కు సన్మానం

**ఉరవకొండ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్ రావడానికి కృషి చేసిన కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ మస్తాన్‌తో పాటు అధ్యాపక బృందాన్ని బుధవారం సిపిడిసి సభ్యులు కళాశాలలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిడిసి సభ్యులు, జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, భూశెట్టి రమేష్‌బాబు, వెంకటస్వామి, కెకె.ప్రసాద్, సోము, డాక్టర్ హర్ష, లలితమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గణేష్ నిమజ్జనం వేడుకలు

**ఉరవకొండ :** విడపనకల్లు మండలంలోని గడేకల్ గ్రామంలో వీరశైవలింగాయతుల ఆధ్వర్యంలో శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడు, శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలను బుధవారం భక్తుల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా నిమజ్జనం చేశారు. ఐదు రోజుల నుంచి భక్తుల విశేష పూజలు అందుకున్న గణనాథులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో డప్పులు, మేళతాళాలు, భాజాభజంత్రీల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడికి చేర్చారు. ఊరేగింపులో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా వీరశైవలింగాయతులు భజనగాన బృందం ఏర్పాటు చేశారు. ఒకటో వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం, అనంతరం గణేశ్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు.

నిమజ్జనానికి వినాయకుని విగ్రహాన్ని తరలిస్తున్న భక్తులు

# వరద ప్రాంతాల్లో కార్మికులకు కనీస వసతులు కల్పించాలి

**ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్**

విజయవాడలో వరద ప్రాంతాల్లో విధులు నిర్వహించటానికి వెళ్లిన పారిశుధ్య కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ యూనియన్ నగర నాయకులు బండారు ఎర్రిస్వామి అధ్యక్షతన నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎఇఎం.నాగరాజు, కె.నాగభూషణ, నగర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ మాట్లాడుతూ వరద, ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య సహాయక చర్యలు చేపట్టడానికి వెళ్లిన మున్సిపల్ కార్మికులకు సరైన వసతి, వేళకు ఆహారం, వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అక్కడ విధులు నిర్వహించి తిరిగి వచ్చిన 120 మంది కార్మికులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఐదు రోజుల పాటు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని, ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని కోరారు. అనంతరం నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్, సూపరింటెండెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.లక్ష్మీనారాయణ, కోశాధికారి బత్తల ఆదినారాయణ, నగర కోశాధికారి ఎం.లక్ష్మీనరసమ్మ, కమిటీ సభ్యులు నాగేంద్ర, శీన, నల్లప్ప, కుమార్, పెన్నోబిలేసు, కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



నగర పాలక సంస్థ హెల్త్ ఆఫీసర్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బ్రహ్మసముద్రం విద్యార్థులు

**ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం**

స్థానిక జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులు శివలింగమ్మ, నరసింహ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం చంద్రమౌళి, ఎంఇఒ ఓబుళపతి తెలిపారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ సౌత్ జోన్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో శివలింగమ్మ అండర్-16 విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో, నరసింహ లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. శివలింగమ్మ బ్రహ్మసముద్రం పంచాయతీలోని తాటాకులదొడ్డి గ్రామానికి చెందిన ముక్కన్న, చంద్రమ్మ దంపతుల కుమార్తె, నరసింహ కళ్యాణదుర్గం మండలంలోని బోయలపల్లి గ్రామానికి చెందిన రామన్న, రత్నమ్మ దంపతుల కుమారుడు. ఎంపికైన విద్యార్థులు, పిఈటి ఇబ్రహీంను హెచ్‌ఎం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ తాము రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, తమ పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బ్రహ్మచైతన్య, హనుమంత రెడ్డి, వెంకటనారాయణ, రవికుమార్, తిప్పేస్వామి పాల్గొన్నారు.

విద్యార్థులు శివలింగమ్మ, నరసింహతో ఉపాధ్యాయ బృందం

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి-పామిడి**

గ్రామాల్లో నెలకొ న్న ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్థానిక సిపిఎం నాయకులు తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం గజరాంపల్లి శాఖ ఆధ్వర్యంలో గజరాంపల్లి గ్రామ రెండవ మహాసభ నిర్వహించారు. ముందుగా సిపిఎం మండల కమిటీ మెంబర్ ముత్యాలు జెండాను ఆవిష్కరించారు. సిపిఎం సీనియర్ నాయకులు అనిమిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పలు సమస్యలపై చర్చించారు. గజరాంపల్లి శాఖ కార్యదర్శిగా బి.మాబును నియమించారు. అక్టోబర్ 6వ తేదీ మండల మహాసభ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మల్లేష్, బాబాఫకృద్దీన్, వెంకటేష్, జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

## కాంట్రాక్ట్ నర్సులను రెగ్యులర్ చేయాలని నిరసన

**గుత్తి :** కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు రామాంజనమ్మ, దివ్యభారతి మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలను లెక్క చేయకుండా రోగాలకు సేవలు అందించామన్నారు. 11 ఏళ్లగా తాము రోగులకు సేవలు అందిస్తున్నా ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయలేదన్నారు. చాలీచాలని జీతాలతో అవస్థలు పడుతున్నామన్నారు. తక్షణమే జీవో 115ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్పకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు సునీత, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్పకు వినతి పత్రం ఇస్తున్న స్టాఫ్ నర్సులు

## ఎస్‌విఐటి డైరెక్టర్‌కు అవార్డు

**రాప్తాడు :** మండలంలోని హంపాపురం గ్రామం వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జె.రవికిషోర్‌కు బెస్ట్ మాంగో డిబి అకడమిక్ సమ్మిట్ డిస్టింగ్విష్ట్ మెంటార్ అవార్డు దక్కింది. ఈయన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్‌లో విద్యార్థులకు అసాధారమైన మార్గదర్శకత్వం, మద్దతు అందించినందుకు మాంగో డిబి లోకల్ బెంగళూరు అకడమిక్ సమ్మెలో సన్మానించి అవార్డుతో పాటు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

## యువకుడు ఆత్మహత్యాయత్నం

**బెళుగుప్ప :** మండలంలోని కోనంపల్లి గ్రామంలో బుధవారం వన్నూరుస్వామి(30) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు తెలిపిన వివరాలు.. కుటుంబ కలహాల నేపథ్యంలో వన్నూరుస్వామి, భార్య గొడవ పడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో వన్నూరుస్వామి పురు గుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. గమనించిన బంధువులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**గుత్తి :** పట్టణ శివారులోని అనంతపురం రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బిహార్‌కు చెందిన ఉమర్ రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని 108 సిబ్బంది ప్రభుత్వాసుపత్రి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## బియ్యం పట్టివేత

**బొమ్మనహాల్ :** అక్రమంగా బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు కాపు కాసి మండలంలోని గోవిందవాడ క్రాస్ వద్ద బొలెరో వాహనం, 20 క్వింటాళ్ల బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. అలాగే హమాలీ, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నబిరసూల్ తెలిపారు.

## అనారోగ్యంతో టిడిపి నేత మృతి

**పామిడి :** పట్టణంలోని 15వ వార్డ్ మాజీ మెంబర్ గుజ్జర్ రామచంద్రరావు బుధవారం అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల కన్వీనర్ ఆర్ఆర్.రమేష్ రామచంద్రరావు ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు అందజేశారు. అలాగే పత్రా శీను మిత్ర బృందం రూ. 5వేలను రామచంద్రరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బొమ్మా మోహన్, పత్రా శీన, షేక్షా, వన్నూరు, శేఖర్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## 19న మండల సర్వసభ్య సమావేశం

**శింగనమల :** ఈ నెల 19వ తేదీ స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ నిర్మలకుమారి తెలిపారు. సమావేశానికి అధికారులు, జడ్పిటిసి, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, కో ఆప్షన్ మెంబర్లు హాజరుకావాలన్నారు.

## నీలూరులో సమస్యలు పరిష్కరిస్తాం

**పామిడి :** టిడిపి ఇన్‌ఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఆర్ఆర్. రమేష్ బుధవారం మండలంలోని నీలూరు గ్రామంలో పర్య టించారు. గ్రామస్తులు డ్రెయినేజీ సమస్యను ఆయన దృష్టికి తీసుకు రాగా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన నీలూరు బూత్ కన్వీనర్ వాల్మీకి రామంజిని పరామర్శించారు. టిడిపి నాయకుల ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం 22 ప్యాకెట్ల బియ్యం సేకరలించినట్లు తెలిపారు. నాయకులు నారాయణరెడ్డి, తిప్పన్న, అశత్తు, రాజకుళ్లాయి, రంజిత్, వెంకటేష్, సురేంద్ర, గణేష్, సునీల్, ఓబులేసు, వర్ధన్, రాఘవేంద్ర, గరుడశేఖర్, పాల్గొన్నారు.

బియ్యం సేకరిస్తున్న టిడిపి నాయకులు

**వరద బాధితుల కోసం ధాన్యం సేకరణ**

టిడిపి మండల కన్వీనర్ ఆర్ఆర్.రమేష్, జనసేన, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం ధాన్యం సేకరించారు. పట్టణంలో పలు వార్డుల్లో తిరిగి ప్రజల నుంచి ధాన్యం, తదితర వస్తువులను స్వచ్ఛందంగా సేకరించారు. కార్యక్రమంలో బొమ్మ మోహన్, అప్పన్నగారి కుమార్, సుంకప్ప, పసుల శ్రీరాములు, నల్లబోతుల శ్రీనివాసులు, పత్రా శీన, షెక్షా, వెంకటరమణ, గాదిలింగప్ప, తిమ్మప్ప, శేఖర్, నిరంజన్, జగన్‌గౌడ్, కొండాపురం రఫీ, బెస్త హరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**శింగనమల :** విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత పాటించాలని డాక్టర్ శంకర్ నాయక్ సూచించారు. మండలంలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య, మలేరియా సిబ్బంది పెరవలి గ్రామంలో పర్యటించి ప్రజలకు పలు సూచనలు చేశారు. మలేరియా, డెంగీ, తదితర జ్వరాలపై అవగాహన కల్పించారు. దోమల నివారణకు డ్రెయినేజీల్లో అబేటు మందు, ఫాగింగ్ చేయించారు. జ్వర పీడితుల నుంచి రక్తపూతలు సేకరించారు. అనంతరం నాయనపల్లి క్రాస్‌లో ఉన్న ఆర్‌ఎంపి క్లినిక్‌ను తనిఖీ చేశారు. రోగులకు ప్రాథమిక చికిత్స మాత్రమే అందించాలని, సెలైన్ బాటిల్స్ ఎక్కించరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య, సర్పంచి రాజు, సూపర్వైజర్స్ అశ్వర్థనారాయణ, శ్రీధర్‌మూర్తి, ఆరోగ్య కార్యకర్తలు నాగరాజు, ఆశాబి, హెల్త్ ప్రొవైడర్స్ అనూష, దివ్యభారతి, హరిత, జ్యోతి, సచివాలయ సెక్రటరీ ప్రసాద్, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, నాగవేణి పాల్గొన్నారు.


**మహారాజశ్రీ రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.NO:132/2020**

**Between:**
డి.రజాక్ ...వాది
యెదిరి
ఎమ్.చెన్నారెడ్డి ...ప్రతివాది
**To,**
ఎమ్.చెన్నారెడ్డి S/o Late ఎమ్.హనుమంత రెడ్డి, డోర్ నెంబర్:1-10-34, ఉరవకొండ రోడ్డు, కనేకల్లు గ్రామము, మరియు మండలం.

**సమన్లు**
వాది ప్రామిసరి నోటు బాపత్తు వసూలు నిమిత్తం మీపై, పై దావా దాఖలు చేయడమైనది. కావున మీరు పై కోర్టులో తేది:27/09/2024 న ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై, ఆన్సరు దాఖలు చేసుకోవాలి. అట్లు మీరు హాజరు కాని యెడల, పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
**(By order of the court)**
**గౌని వెంకట రెడ్డి**
వాది తరుపు న్యాయవాది, రాయదుర్గం.

**మహారాజశ్రీ రాయదుర్గం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.NO:76/2019**

**Between:**
డి.నీలకంఠ ...వాది
యెదిరి
జి.సాయిబాబు ...ప్రతివాది
**To,**
జి.సాయిబాబు S/o Late గటేగార్ తిప్పయ్య, డోర్ నెంబర్:12-1-21, ఓబులాచారి రోడ్డు, రాయదుర్గం టౌన్, అనంతపురం జిల్లా.

**సమన్లు**
వాది ప్రామిసరి నోటు బాపత్తు వసూలు నిమిత్తం మీపై, పై దావా దాఖలు చేయడమైనది. కావున మీరు పై కోర్టులో తేది:25/09/2024 న ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై, ఆన్సరు దాఖలు చేసుకోవాలి. అట్లు మీరు హాజరు కాని యెడల, పై దావా మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.
**(By order of the court)**
**గౌని వెంకట రెడ్డి**
వాది తరుపు న్యాయవాది, రాయదుర్గం.


# వైసిపి శ్రేణులకు అండగా ఉంటా : మాజీ ఎంపీ రంగయ్య

**ప్రజాశక్తి-కుందుర్పి**

ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా.. ఎవరూ అధైర్యం పడవద్దు అని మాజీ ఎంపీ తలారి రంగయ్య వైసిపి శ్రేణులకు భరోసా ఇచ్చారు. మండలంలోని నిజవల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన మారెమ్మ జాతరకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మూడు నెలల్లో టిడిపి నాయకులు అర్హులైన చర్మకారులు, డప్పు కళాకారుల పింఛన్లు తొలగించారని స్థానిక నాయకులు ఆయన ఎదుట వాపోయారు. స్పందించిన రంగయ్య పింఛను తొలగించిన వారి సమగ్ర సమాచారం తీసుకొస్తే ఉన్నత స్థాయి అధికారులతో మాట్లాడి పింఛను వచ్చేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలు అందించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసం చేశారని మండిపడ్డారు. ఆయన వెంట సర్పంచి గౌని ప్రభాకర్‌రెడ్డి, బోయ తిప్పేస్వామి, కో ఆప్షన్ మెంబర్ ముజువుల్లా, బెస్తరపల్లి ఎంపిటిసి ఓబులేష్, మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైసిపి శ్రేణులతో సమావేశమైన మాజీ ఎంపీ రంగయ్య


**In The Court of The 1st Addl. Junior Civil Judge, Ananthapuramu**
**O.S.No:429/2023**

**Between:**
Canara Bank (Rep by its authorized Officer, Manager and Authorised Officer, Canara Bank, Main Branch, Ananthapuramu) **...Plaintiff**
**And**
Nelluri Gowthami Priyanka and others **...Defendants**
**Notice to Defendant No:1,2 & 3**
**D1**:Nelluri Gowthami Priyanka D/o Nelluri Rama Chakradhara Rao,
**D2**:Nelluri Rama Chakradhara Rao S/o Nelluri Nooka Raju,
**D3**:Kukatlapalli Sridhar S/o K.Rangaih
All are R/at D.No:3-768-1, 4th Street, Tapovanam, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తం 16/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**చిలమకూరి శ్రీనివాసులు**, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9490122008

**In The Court of The Senior Civil Judge, Gooty**
**O.S.No:19/2024**

**Between:**
Kendole Chandrasekhar Rao **...Plaintiff**
**And**
Matam Chandrasekhar and another **...Defendants**
**Notice to Defendant No:1**
**D1**:Matam Chandrasekhar S/o Late Matam Pedda Sidda Lingaiah, Business. R/of D.No:13/148, Vadlapalem, Tadipatri Town, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో 1వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 17/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**టి.ధనుంజయ**, వాదిపరం వకీలు,
గుత్తి, సెల్:9885896307

**In The Court of The 1st Addl. Junior Civil Judge, Ananthapuramu**
**O.S.No:303/2023**

**Between:**
Canara Bank (Rep by its authorised Officer, Manager and Authorised Officer, Canara Bank, New Town Branch, Ananthapuramu) **...Plaintiff**
**And**
Sri Divya Jyothi Enterprises Prop:T.Jyothi **...Defendant**
**Notice to Defendant**
**To,**
Sri Divya Jyothi Enterprises Prop:T.Jyothi W/o T.Viswanatham R/at D.No:1/344, Dwaraka Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 16/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**చిలమకూరి శ్రీనివాసులు**, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9490122008

**In The Court of The MACT VIth Addl. District Judge, Gooty**
**M.V.O.P. No:25/2023**

**Between:**
Goddumarri Gopal **...Petitioner**
**And**
N.Hajivali and others **...Respondants**
**Notice to Respondant No:2**
**R2**:Yarrapureddy gari Jagadeswar Reddy S/o Gurivi Reddy R/of H.No:3-456, G.V.P.Colony, Tadipatri, Gannevaripalli Colony, Tadipatri, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 17/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**టి.ధనుంజయ**, అడ్వకేట్,
గుత్తి, సెల్:9885896307

**In The Court of The IIIrd Addl. Junior Civil Judge(Excise Court), Ananthapuramu**
**O.S.No:884/2023**

**Between:**
Shaik Vali **...Plaintiff**
**And**
Shaik Masthan Vali **...Defendant**
**Notice to Defendant**
**To,**
Shaik Masthan Vali S/o Nabi Rasool, Business, R/at D.No:18-296-E18, Venugopal Nagar, Ananthapuramu.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 03/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**ఎస్.పి. శ్రీనివాసులు**, అడ్వకేట్,
అనంతపురం, సెల్:9440753607

**In The Court of The MACT VIth Addl. District Judge, Gooty**
**M.V.O.P. No:63/2023**

**Between:**
1.Channa Jayasimha S/o Channa Hari Prasad,
2.Channa Jayanth S/o Channa Jayasimha,
Rep by N.F.Guardian Father Channa Jayasimha Both are R/at D.No:7/453, Navaranga Talkies Road, Tadipatri. **...Petitioners**
**And**
Molaka Ramalinga Reddy and another **...Respondants**
**Notice to Respondant No:1**
**R1**:Molaka Ramalinga Reddy S/o M.Pedda Gangi Reddy R/of D.No:3/1115-A2, Gannevaripalli Colony, Tadipatri Town and Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో 1వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం 04/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**టి.ధనుంజయ**, అడ్వకేట్,
గుత్తి, సెల్:9885896307

**In The Court of The Ist Addl. Junior Civil Judge, Ananthapuramu**
**E.P.No:426/2022 in O.S.No:34/2021**

**Between:**
K.Naresh Babu **...Petitioner/D.Hr**
**And**
M.Raju **...Respondant/J.Dr**
**Notice to J.Dr**
**To,**
M.Raju S/o M.Venkataramudu R/o Tumpera Village, Narpala Mandal, Ananthapuramu Dist.
పై నెంబరు కేసులో J.Dr అయిన మీ హాజరు నిమిత్తం 22/10/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**సి.హనుమన్న** అడ్వకేట్,
అనంతపురం, సెల్:9182681813

**In The Court of The Hon'ble District Judge, Ananthapuramu**
**G.W.O.P. No: 12/2024**
**( Application for appoinment of Guardian for The Minor Children by Name 1.Talari Tushara Bindu 8 years 2. Talari Kalyanaram 6 years)**

**Between**
K.Ademma W/o K.Nagabushanam, Gangammagudi Veedhi, Peddavaduguru Village & Mandal, Ananthapuramu Dist. **...Petitioner**
**And**
Kammanagari Salamma W/o Late Narayana, Z.P. School దగ్గర పెద్దవడుగూరు గ్రామం మరియు మండలం,
అనంతపురం జిల్లా. **...Respondant**
**ప్రకటన**
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై దావాలో మైనర్లు అయిన 1.తలారి తుశారబిందు, 2. తలారి కళ్యాణ్ రామ్‌ల సంరక్షణకు షెడ్యూలు దాకలా ఆస్తి సంరక్షించుట కొరకు వారి మేనత్త అయిన శ్రీమతి ఆదెమ్మను మైనర్లకు గార్డియన్‌గా నియమించుట కొరకు దావా దాఖలు చేయడమైనది. కావున గార్డియన్‌గా నియమించుటకు విషయంలో ఎవరికైన ఎటువంటి ఆక్షేపణలున్న యెడల వారు స్వతహాగా గానీ, వకీలు ద్వారా గాని 26/09/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు పై కోర్టు నందు వారి ఆక్షపణలు తెలియజేయడవచ్చును. లేని యెడల అర్జీదారురాలు పరముగా తీర్మాణం చేయదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
**షెడ్యూలు**
the Amounts Laying is the SB Account in A/c No:041210100192575 Union Bank at Peddavaduguru Branch on the name of Late Talari Sivamma for Rs:9,84,131/- from Union Bank Peddavaduguru Branch, Ananthapuramu Dist.
**(By Order of The Court)**
**V.J.RAVIKUMAR,**
**N.M.CHOWDESWARAIAH,**
**Advocates, Ananthapuramu.**

**In The Court of The IInd Addl. Junior Civil Judge, Ananthapuramu (MJFCM)**
**O.S.No:1092/2023**

**Between:**
Vasundaramma **...Plaintiff**
**And**
V.Manjula and 4 others **...Defendants**
**దావా నోటీసు**
**D2**:,T.Muralidhar Reddy S/o Late T.Krishna Reddy, D.No:18-1-501, Venugopal Nagar, Old Town, Ananthapuramu Town, Ananthapuramu Dist.
పై నెంబరు దావాను వాది దాఖలు చేసి, పైన తెలిపిన మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెఇలయజేయడము ఏమనగా మీరు గానీ, మీ తరుపు అడ్వకేటు ద్వారా గానీ పై కోర్టు నందు 30/09/2024వ తేదిన ఉదయం 10:30 గం॥లకు మాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో దావా మీ పరోక్షము నందు తీర్మానించబడును.
**వాయిదా తేది:30/09/2024**
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**A.V.SIVA REDDY,**
**Advocate for Plaintiff, Anantapuramu,**

**In the Court of The 1st Addl. Junior Civil Judge:Ananthapuramu**
**O.S. No:1039/2022**

**Between:**
Duddakunta Venkateswara Reddy **...Plaintiff**
**And**
T.Venugopal Naidu **...Defendent**
**Notice To Defendent**
**To,**
T.Venugopal Naidu S/o T.Ramaiah, Resident of D.No:4/1006-A, Papampeta area, Kalyanadurgam Road, Ananthapuramu City.
పై నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం 13/11/2024 వ తేది ఉదయం 10:30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
**ఆలూరు రాఘవేంద్ర**, వాదిపరం వకీలు,
అనంతపురం, సెల్:9440181500